సాక్షి
విశాఖపట్నం

ఆదివారం । 22 । అక్టోబర్ । 2023

పేదల ఆరోగ్యానికి భద్రత

- వైద్య రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం..
- రూ.21.92 కోట్లతో కేజీహెచ్‌లో పలు అభివృద్ధి పనులు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- ఏఎంసీ వందేళ్ల వేడుక పైలాన్ ఆవిష్కరణ



సీటీ స్కాన్, ఎంఆర్‌ఐ స్కాన్‌ను యూనిట్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి రజని



కార్డియాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రజని, చిత్రంలో ఎమ్మెల్యే వాసుపల్లి, కలెక్టర్ మల్లికార్జున

మహారాణిపేట : పేదల ఆరోగ్య భద్రత, ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంగా వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ఉత్తరాంధ్రలోని పేదలకు మరింత నాణ్యమైన వైద్య సేవలందించేందుకు గానూ కేజీహెచ్‌లో సుమారు రూ.21.92 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను శనివారం ఆమె ప్రారంభించారు. ముందుగా కార్డియాలజీ విభాగంలో రూ.24 లక్షల సీఎస్సార్ నిధులతో ఆధునికీకరించిన ఐసీయూ, ఎంసీయూ యూనిట్లను ప్రారంభించిన ఆమె విభాగంలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.11.25 కోట్లతో ఏర్పాటు చేసిన ఎంఆర్‌ఐ స్కానింగ్, రూ.3.82 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కానింగ్ యూనిట్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కేంద్రాల్లో రూ.7 లక్షలతో మౌలికవసతులు కల్పించారు. తర్వాత రూ.2.38 కోట్లతో సమకూర్చిన తొమ్మిది అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రూ.1.50 కోట్లతో సమకూర్చిన పరికరాలను, స్కిల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అలాగే రూ.2.65 కోట్లతో సమకూర్చిన సర్జికల్, వైద్య పరికరాలను



ఏఎంసీ శతాబ్ది ఉత్సవాల పైలాన్ ఆవిష్కరణ అనంతరం వైద్యులతో మంత్రి రజని గ్రూప్ ఫొటో

మంత్రి చేతుల మీదుగా అందుబాటులోకి తీసుకొచ్చారు. చివరిగా ఆంధ్ర వైద్య కళాశాల వద్ద వందేళ్ల వేడుకను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పైలాన్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, వైద్యులతో కలిసి పైలాన్ వద్ద ఫొటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత ఇవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల వద్దకు వెళ్లి సేవలందించామని, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా క్షేత్ర స్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విమ్స్ అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించామని, మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమాల్లో కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు, డీఈ మన్మథరావు, డీసీహెచ్ఎస్ రమేశ్ కిశోర్, డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు, రిటైర్డు డీఎంఈ డాక్టర్ రవిరాజ్, కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, వైఎస్సార్ సీపీ నాయకులు దశమంతుల చిన్న, పెంటపల్లి సత్యనారాయణ, జ్యోతి, రాము, కల్యాణి, వైద్యాధికారులు పాల్గొన్నారు.



సీటీ స్కాన్ పరికరం, రూ.2.65 కోట్ల నూతన వైద్య పరికరాలు, కార్డియాలజీ విభాగంలో ఆధునిక సౌకర్యాలు

కేజీహెచ్‌లో అందుబాటులోకి వచ్చినవి..	ఖర్చు చేసిన మొత్తం(రూ.)
ఎంఆర్‌ఐ స్కాన్ యూనిట్	11.25 కోట్లు
సీటీ స్కానింగ్ యూనిట్	3.82 కోట్లు
తొమ్మిది అంబులెన్స్‌లు	2.38 కోట్లు
కార్డియాలజీ విభాగం ఆధునికీకరణ	24 లక్షలు
స్కిల్ ల్యాబ్ ప్రారంభం	1.50 కోట్లు
వైద్య పరికరాలు	2.65 కోట్లు



కార్డియాలజీలో రోగులను పరామర్శిస్తున్న మంత్రి



అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

6,173 మందికి వైద్య సేవలు

25న తిరిగి వైద్య శిబిరాలు ప్రారంభం

మహారాణిపేట: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా శనివారం జిల్లాలో 23 ప్రాంతాల్లో నిర్వహించిన వైద్య శిబిరాల్లో 6,173 మందికి పరీక్షలు చేశారు. అర్బన్ పరిధిలో 22 ప్రాంతాల్లో 5,537 మందికి, రూరల్‌లో ఒక ప్రాంతంలో 636 మందికి వైద్య సేవలందించినట్లు డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. దసరా సెలవులు కారణంగా ఆది, సోమ, మంగళ వారాలు వైద్య శిబిరాలు ఉండవు. తిరిగి 25వ తేదీ నుంచి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు వెల్లడించారు.

'జీవీఎంసీ కార్యాలయం'పై కట్టుకథ

- భవిష్యత్ అవసరాల దృష్ట్యా ముడసర్లోవకు ప్రధాన కార్యాలయం
- పూర్తి పారదర్శకతతో కౌన్సిల్‌లో సభ్యులందరూ ఆమోదం
- అయినా తప్పుడు రాతలతో పాఠకులను మోసం చేస్తున్న పచ్చ మీడియా
- విశాఖపట్నం పరిపాలన రాజధాని కాకుండా విషపు రాతలు
- ప్రస్తుత కార్యాలయం ఎంపీకి కట్టబెట్టేందుకే అంటూ అసత్య కథనాలు



దాబాగార్డెన్స్ : ఆలూ లేదు.. చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా మారిపోయింది పచ్చ మీడియా పైత్యం. విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించింది మొదలు.. అందాల నగరంపై విషం చిమ్మడం ప్రారంభించింది. అప్పటి నుంచి ప్రభుత్వాన్ని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ.. నిస్సిగ్గుగా కల్పిత కథనాలు అచ్చేస్తోంది. తాజాగా ముడసర్లోవలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఏర్పాటు అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఈనాడు పత్రిక కుట్రలకు పదునుపెట్టింది. ముడసర్లోవకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయాన్ని తరలించాలని నిబంధనల మేరకు కౌన్సిల్ సమావేశంలో సభ్యులందరూ ఆమోదించారు. అక్కడ కార్యాలయం నిర్మాణం జరిగిన తర్వాత.. ఇక్కడ కార్యాలయాన్ని తరలిస్తారు. తర్వాత ఏం చేయాలనే విషయాన్ని అప్పుడు జీవీఎంసీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంటుంది. అయితే.. తనకుతాను ముందుగానే ఈనాడు ఊహించుకుని ఎంపీకి కట్టబెడుతున్నట్టుగా విషం చిమ్ముతూ రాతలు రాసేంది. ఇదే కాదు రుషికొండపై టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాన్ని కూడా ముఖ్యమంత్రి తమ సొంత మనుషులకు లీజుకు ఇవ్వనున్నట్టు తప్పుడు కథనాలు ప్రచురించింది. ఇప్పుడు సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారని మాట మార్చింది. విశాఖ ప్రగతిని అడ్డుకునేందుకు దిగజారుడు రాతలు రాస్తూ.. ఉన్మాదంతో వెర్రెక్కిపోతోంది.

కొత్త కార్యాలయం ఎందుకంటే.?

విశాఖ పరిపాలన రాజధాని కానున్న నేపథ్యంలో జిల్లా రూపురేఖలు మారనున్నాయి. రహదారుల విస్తరణ నుంచి మౌలిక సదుపాయాల కల్పన వరకు అనేక బృహత్తర ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. విశాఖ నుంచి పాలన సాగనున్న క్రమంలో రాష్ట్ర స్థాయి కార్యాలయాలు విశాఖకు తరలిరానున్నాయి. దీంతో భవిష్యత్ అవసరాల దృష్ట్యా కొన్ని కార్యాలయాల విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉంటుంది. ఇందులో భాగంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం మరింత ఎక్కువ విస్తీర్ణంలో ఆధునిక హంగులతో ముడసర్లోవ ప్రాంతంలో నిర్మించాలని అధికారికంగా కౌన్సిల్‌లో తీర్మానం జరిగింది. దీనిపై ప్రతిపక్ష పార్టీలు, పచ్చమీడియా కొత్త రాగాన్ని అందుకున్నాయి. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో విభాగాలు, గదుల సర్దుబాటు కష్టమవుతున్న నేపథ్యంలో మరింత విస్తీర్ణంలో కార్యాలయం నిర్మించాలని భావించగా.. ప్రస్తుత కార్యాలయాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నమంటూ గుండెలు బాదుకుంటున్నాయి. విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధానికి ఉత్తరాంధ్ర ప్రజలు స్వాగతిస్తున్నారు. ఈ విషయమై ఇక్కడి ప్రజలు ఓ క్లారిటీకి వచ్చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని రాద్ధాంతాలు చేసినా.. ప్రజలు నమ్మే స్థితిలో లేకపోవడంతో విశాఖపై విషం చిమ్మడం ప్రారంభించారు. యావత్ ఉత్తరాంధ్ర ప్రజలు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తుంటే ఇటు తెలుగుదేశం, జనసేన నాయకులు చేసేదేమీ లేక పచ్చమీడియా వెంట పడ్డారు. విశాఖ రాజధానిగా మారితే తమకు గడ్డుకాలం తప్పదని పచ్చ మీడియాతో తప్పుడు రాతలు రాయిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారు. ఇదే అదనుగా పచ్చమీడియా కూడా ఆ పార్టీ నాయకులు ఏం చెప్పినా అదే పరమాన్నం అనుకుని తప్పుడు రాతలు రాసేందుకు వెనుకాడడం లేదు.

ఇదీ వాస్తవం

మహా విశాఖ నగర సమగ్ర అభివృద్ధి, నగర జనాభా పెరుగుదల, వచ్చే 40, 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ముడసర్లోవలోని 4.37 ఎకరాల కార్పొరేషన్ స్థలంలో నూతన ప్రధాన కార్యాలయం నిర్మించాలని జీవీఎంసీ భావించింది. ఇటీవల నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో టేబుల్ అజెండా-1గా సభ్యుల ముందుకు ఈ అంశం చర్చకు వచ్చింది. పారిశ్రామిక నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన విస్కో కార్యాలయం కూడా అక్కడే ఏర్పాటు చేసే అంశంపై చర్చ సాగింది. నేషనల్ బిల్డింగ్ కోడ్(ఎన్‌బీసీ) అండ్ గ్రీన్ బిల్డింగ్ మార్గ దర్శకాల ప్రకారం కార్పొరేషన్‌కు సంబంధించి వివిధ విభాగాలు, కౌన్సిల్ హాల్‌తో పాటు ఒక ఆడిటోరియం, తదితర నిర్మాణాలు చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. నూతన కార్యాలయ సముదాయంలో అన్ని సెక్షన్లు, కౌన్సిల్ హాల్, ఇతర సౌకర్యాల కల్పనపై పలుమార్లు విభాగాల అధిపతులతో చర్చించి.. వారి సూచనలు, అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్నారు. కమిషనర్ సూచనల మేరకు నియమించిన ఆర్కిటెక్ట్/కన్సల్టెంట్ సంస్థ కాన్సెప్చువల్ ప్లాన్, కాన్సెప్చువల్ డిజైన్ రూపొందించింది. దీని ఆధారంగా ఫైనల్ ప్లాన్, డిజైన్ డ్రాయింగ్స్, అంచనాలు తయారు చేస్తారు. అనంతరం కార్పొరేషన్ అనుమతితో భవన నిర్మాణం చేపడతారు. ఈ అంశాలపై కౌన్సిల్‌లో చర్చ అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయాన్ని ముడసర్లోవకు తరలించే విషయమై ఆమోద ముద్ర పడింది.

టీడీపీ, జనసేన కార్పొరేటర్ల బాగోతం

భవిష్యత్ అవసరాల దృష్ట్యా ముడసర్లోవలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలని జీవీఎంసీ కౌన్సిల్ నిర్ణయించింది. ఇందుకోసం డిజైన్లు సిద్ధం కాగా.. ఇంకా నిర్మాణం ప్రారంభం కావాలి.. అది పూర్తయి ప్రారంభోత్సవం జరగాలి. కార్యకలాపాలు మొదలవ్వాలి. దీనికి ఎంతో సమయం ఉంది. కానీ ఇప్పుడే ప్రధాన కార్యాలయాన్ని తరలించేస్తున్నట్టు.. ఇప్పుడు ఉన్న భవనాలను ఓ ఎంపీకి ధారాదత్తం చేసేస్తున్నట్టు ఓ కార్పొరేటర్ చేసిన ఆరోపణలను పచ్చమీడియా కథనంగా వండి వార్చేసింది. తెలుగుదేశం, జనసేన కార్పొరేటర్లు ఇటీవల నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయాన్ని ముడసర్లోవకు తరలింపు విషయమై వ్యతిరేకించినట్టు నటించి.. చివరకు ఆమోద ముద్ర వేశారు. మరుసటి రోజు పచ్చమీడియాతో కలిసి తెర ముందు బాగోతం చేశారు.

వైఎస్సార్ సీపీతో వారికి సంబంధం లేదు

జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు

సాక్షి, విశాఖపట్నం: గాజువాక నియోజకవర్గంలోని జీవీఎంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లేళ్ల దిలీప్ కుమార్‌కు వైఎస్సార్ సీపీతో ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

ఉక్కు కార్మికులకు రెండు వాయిదాలుగా బోనస్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికులకు బోనస్ రెండు వాయిదాలు ఇవ్వనున్నట్టు గుర్తింపు యూనియన్ నాయకులు ప్రకటించారు. సెయిల్‌లో కార్మికులకు రూ.23 వేలు బోనస్ వారి అకౌంట్లకు ఈ నెల 20న పంపించారు. అయితే ఇక్కడ మాత్రం కార్మికులకు మొదట విడతగా రూ. 15 వేలు, జనవరి 2024లో మిగిలిన రూ.8 వేలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ నెల 24న కార్మికుల అకౌంట్లకు మొదట విడత రూ.15 వేలు పంపనున్నట్టు వారు తెలిపారు. గుర్తింపు యూనియన్ రెండు విడతలుగా ఇవ్వనున్నట్టు చేసిన ప్రకటనపై ఉక్కు కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



సర్వమంగళకరి.. సౌందర్య రత్నాకరి

దాబాగార్డెన్స్: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం కనకమహాలక్ష్మి గజలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి లక్ష గాజులతో పూజ నిర్వహించారు. ముందుగా సంకల్పం, మండపారాధన, కలశస్థాపన, సప్తశతి, మహావిద్యా, శ్రీచక్ర నవావర్ణార్చన జరిపారు. లక్షగాజుల పూజ దాతలు విజయవాడకు చెందిన ఆహ్వాన్, వెన్నన్, అన్నపురెడ్డి రామిరెడ్డి, అనిత దంపతులు, పట్టుచీరల స్పాన్సర్స్ లక్కీ, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం విజయలక్ష్మిగా శాకంబరి అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తారని ఈవో కె.శిరీష తెలిపారు. ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

డీఆర్వో మోహన్‌కుమార్

మహారాణిపేట: రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొలుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి.వి.ఎ.ప్రసాదరాజుతో కలసి జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ధాన్యం విక్రయాల్లో ఏ విధమైన తేడా రాకుండా.. ఉత్పత్తులు, అమ్మకాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేలా ఆర్బీకేలు పని చేస్తున్నాయని తెలిపారు. ఏపీఎంఐపీ ద్వారా డ్రిప్ పైప్‌లైన్ ఏర్పాటుకు రైతులను ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటకు నష్టం కలగకుండా రైతులకు తగిన సలహాలు, సూచనలివ్వాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.అప్పలస్వామి, జిల్లా ఉద్యానవన శాఖ జాయింట్ డైరెక్టర్ కె.మన్మథరావు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రామకృష్ణ, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.పాండురంగ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కె.రమేష్, ఏపీ సీడ్స్ కె.నాగ సాయిబాబు, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.కె.యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

కె.కె.లైన్‌లో పలు రైళ్ల గమ్యం కుదింపు

తాటిచెట్లపాలెం: కొత్తవలస-కిరండూల్ (కే-కే)లైన్‌లో ప్రయాణికుల రైళ్లను ఆయా తేదీల్లో గమ్యం కుదించినట్లు వాల్తేర్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె త్రిపాఠి తెలిపారు. భువనేశ్వర్-జగదల్‌పూర్ (18447) హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం-కిరండూల్(18514) నైట్ ఎక్స్‌ప్రెస్ ఆదివారం కోరాపుట్ వరకే నడుస్తుంది. ఈ నెల 22, 23 తేదీల్లో జగదల్‌పూర్-భువనేశ్వర్ (18448) హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్, కిరండూల్-విశాఖపట్నం(18513) ఎక్స్‌ప్రెస్ కోరాపుట్ నుంచి బయలుదేరుతాయి. హౌరా-జగదల్‌పూర్ (18005) సమలేశ్వరి ఎక్స్‌ప్రెస్ ఆదివారం టిట్లాఘడ్ వరకే నడుస్తుంది. జగదల్‌పూర్-హౌరా(18006) ఎక్స్‌ప్రెస్ ఈ నెల 22, 23వ తేదీల్లో టిట్లాఘడ్ నుంచి బయలుదేరి హౌరా చేరుకుంటుంది. ఈ నెల 26న గుంటూరు-రాయగడ (17243) ఎక్స్‌ప్రెస్ విజయగనరం వరకే నడుస్తుంది. ఈ నెల 27న రాయగడ-గుంటూరు (17244) ఎక్స్‌ప్రెస్ విజయనగరం నుంచి బయలుదేరి గుంటూరు చేరుకుంటుంది.

26న విశాఖ-రాయగడ పాసింజర్ రద్దు

తాటిచెట్లపాలెం: రాయగడ-విజయనగరం సెక్షన్ పరిధిలో భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల కారణంగా ఆయా తేదీల్లో పలు రైళ్లు రద్దు చేశారు. ఈ నెల 26న విశాఖపట్నం-రాయగడ(08504) పాసింజర్, 27న రాయగడ-విశాఖపట్నం(08503) పాసింజర్, విశాఖపట్నం-కోరాపుట్ -విశాఖపట్నం (08546/08545) పాసింజర్, విశాఖపట్నం-కోరాపుట్ (18512) ఎక్స్‌ప్రెస్, 28న కోరాపుట్-విశాఖపట్నం(18511) ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేసినట్లు డీసీఎం తెలిపారు.

సికింద్రాబాద్ స్పెషల్ రీ షెడ్యూల్

సంత్రగచ్చిలో శనివారం మధ్యాహ్నం 12.20 గంటలకు బయలుదేరాల్సిన సంత్రగచ్చి- సికింద్రాబాద్ (07646) పండగ స్పెషల్.. పెయిరింగ్ రైలు ఆలస్యం కారణంగా రాత్రి 11.15 గంటలకు బయలుదేరింది.















భారీ తగ్గింపు ధరకు బ్రాండెడ్ దుస్తులు



ఎగ్జిబిషన్‌లో సందడి

బీచ్‌రోడ్డు: దసరా పండగ సందర్భంగా బ్రాండెడ్ దుస్తులను భారీ తగ్గింపుతో నగరవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభిస్తోంది. బీచ్ రోడ్డులోని పామ్ బీచ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌లో పేరొందిన బ్రాండ్ల దుస్తులు, బూట్లు 80 శాతం వరకు భారీ తగ్గింపుతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కుటుంబంలోని చిన్నారులు, పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల వారికి వేలాది రకాల దుస్తులు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ప్రదర్శన సోమవారం రాత్రి 10 గంటల వరకు కొనసాగుతుందన్నారు.

ఏయూ తైక్వాండో జట్టు ఎంపిక

విశాఖ స్పోర్ట్స్: ఏయూ తైక్వాండో జట్టు ఎంపికలు శనివారం జిమ్నాజియంలో జరిగాయి. ఏయూ అనుబంధ కళాశాలలకు చెందిన మెన్, వుమెన్ ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. తొలి బౌట్‌ను ఏయూ రిజిస్ట్రార్ స్టీఫెన్ ప్రారంభించారు. మెన్, వుమెన్‌లో ఎంపిక చేసిన క్రీడాకారులు అంతర విశ్వవిద్యాలయాల తైక్వాండో పోటీల్లో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో ఏయూపీఈ విభాగ సంచాలకుడు విజయ్‌మోహన్, సిబ్బంది, పలు కళాశాలల పీడీలు పాల్గొన్నారు.

స్థలం అమ్మకం

(1) మధురవాడ, అన్నంరాజు నగర్, సూర్య కృష్ణ రెసిడెన్సీ ఎదురుగా, ఎల్.పి. నెం.1/1992 తో ప్లాటు నెం.లు 116 & 110తో గల 622 చ॥గ॥ల స్థలం కనీసపు ధర రూ.2,23,92,000/- మరియు ప్లాటు నెం.లు 111 & 115తో గల 622 చ॥గ॥ల స్థలం కనీసపు ధర రూ.2,23,92,000/-

(2) భీమునిపట్నం, నిడిగట్టు, సేరిళ్ళవలస, వి. రిసార్ట్స్ దగ్గర, సర్వే నెం.31/1 & 32/1-9 లోని అప్రూవ్డ్ లే అవుట్‌లో ప్లాటు నెం.లు 73 & 82తో గల 888 చ॥గ॥ల స్థలం కనీసపు ధర రూ.1,27,87,000/- గా నిర్ణయించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఇ-వేలం ద్వారా అమ్మబడును.

98490 18967
81069 33889

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Automobiles

VEHICLES FOR SALE

■ టాటా 2518, 2020/2021 మోడల్ ఏసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్: 93921 21613 / 93462 22352 [B-786410]

Education

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 5006]

Real Estate

■ D - Farm Patta Assind Lands అన్ని కొనబడును. Courtలో ఉన్న Revenu Problemsలో ఉన్న ఇల్లు, సైట్స్‌పై Finance చేయబడును. ఫోన్ : 96663 47777 [V-797379]

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

BUILDING & CONSTRUCTIONS

■ Quality Materialతో అన్ని ఏరియాలలో Individual / Duplex Houses and Apamtents Constructions చేయబడును. Developments చేయబడును. ఫోన్ : 70934 61404 [V- 2581]

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. మంచి సిక్స్ బోర్‌వెల్ నుంచి సీలింగ్, పుట్టి అన్నింటితో కలిపి డోర్ లాక్ చేసి ఇవ్వబడును. మెటీరియల్ కాంట్రాక్ట్, డవలప్‌మెంట్స్ కూడా చేయబడును. ఫోన్ : 97055 85003 [V- 5945]

FLAT FOR SALE

■ 2 BHK Flats for Sale 1185 Sft, East & West Facing Under Construction at SABBAVARAM. Cont : 77998 56857, 89788 85414 [V-2215]

■ 2&3 BHK Ready to occupy & under construction Flats available Nr. Rajiv Nagar, Kurmannapalem, 1 KM from Aganampudi Toll Gate. Ph : 98497 69709, 93914 25577 [V- 5944]

■ 28 లక్షలకే వైజాగ్‌లో మెగా గేటెడ్‌లో 162 సౌకర్యాలతో 2 BHK Flats కలవు. 15 వేలు రెంట్, లోన్ గ్యారెంటీ. ఫోన్ : 80741 08774 [V- 5942]

■ 3BHK 1795 St. Flat for sale W/F 8th floor, 806 with interior, 2 Car Parks in Lansum Greens Madhavadhara. Cont : 75697 97817, 98664 44676 [V- 11144]

FLATS FOR SALE
2BR flat 1050sft, Kuramannapalem, MVV Gated community with car parking, ready to occupy.
2BR flat 1050sft, Purushottapuram, GN Villa Apartments, Near Mahati school, with car parking.
Contact ✆ 98852 97788

FLATS FOR SALE
2 BHK Deluxe Flats for Sale, Only West Facing ♦No GST, ♦READY TO OCCUPY
P.M.Palem Last Bus Stop, Near Sai Baba Temple.
✆ 93933 89389

FLATS FOR SALE
new 1350 sft WEST facing only @ SEETHANNA GARDENS near Punjab Hotel Jn. MADHAVADHARA
9849999393, 9550255999

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
✆ 8184815118, 8520957200

FLAT FOR SALE
4074 Sq. Ft., 3 BHK, 4 Bath, Fully Furnished, Modular Kitchen with all Appliances and Wardrobes. Servant Quarters and Laundry Room. 140 Sq. Yrds. Undivided Land Share. at YLP Layout, YENDADA
✆ 9849703456

FLATS FOR SALE @ MADHURAWADA Opp. WESTSIDE 300 Mtrs from NH-5, Jathara Jn.
3BHK, 1500 Sft, E/W Facing
Max. loan facility
SUMO HEIGHTS, VIZAG
6281747059, 9866862798

■ Gajuwaka Police Station Backside L.V.Nagar 1050 Sft (2BHK) 1200 Sft (3BHK) Flats For Sale. Ready to Occupy. Cont : 70931 66570 [V- 2732]

■ New 3 BHK Flats 1500 Sft East / West Facing for Sale in Madhavadhara VUDA Colony Behind VUDA East Park. Cont : 95027 82788 [V-2209]

■ 1150 Sft 3 Bed Rooms 1st Floor Narayana Residency, Flat No.104, P.M. Palem 3rd Bus Stop, Carshed. Car parking also Available. Ph : 90593 35347, 92934 44554 [V-797373]

■ 1050 Sft., 2 BHK Luxury Flat E/F Anagha Residency, F/No : 501, 5th Floor, Ready to Occupy Opp : Bhashyam Public School, Ravi Nagar, Naiduthota. Ph : 94901 49100 [V- 797331]

■ 2 BHK (GF) 55 Sqyds Share 625 Sft. Flat S/F 40 Feet Road Near Govt. Hospital and Purushottapuram Bus Stop. 32 Lakshs. Ph : 98486 51816 [V-797426]

KALIDINDI GOLDEN COUNTY
బంగారంలాంటి అవకాశం!!
కలిదిండి గోల్డెన్ కౌంటీ
అనకాపల్లి దగ్గరలో
• 150, 200 చ॥గ॥ ల ప్లాట్లు, చ॥గ॥ 4999/-
• 80% డెవలప్‌మెంట్స్ పూర్తిచేయబడ్డాయి
EMI సదుపాయం కలదు
మరిన్ని వివరాలకు:
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

HOUSE FOR SALE
గాజువాక, శ్రీనగర్ ఎంప్లాయిస్ కోలనీలో 327 Sq Yardsలో గల 70 Sq Yards ఇంటితో పాటు అమ్మకం. Direct Parties Only. 47K / Sq Yard.
7780501131, 96401 53386

■ 3 BHK - Fully Fumished, W/F, 1540 Sft, 1/8 Floors, Direct Car drop at Door Facility. beside Gayatri Medical College, Kommadi. Cell: 88612 28986 [V- 776859]

■ పెందుర్తి ప్రశాంతినగర్‌లో 3 ఫ్లోర్స్ బిల్డింగ్, ఈస్ట్ ఫ్లోర్ 1650 Sft. N/W కార్నర్, 3B/R, పుట్టి, ఫాల్‌సీలింగ్, లిఫ్ట్, కార్ పార్కింగ్, సూపర్‌క్వాలిటీ. ఫోన్ : 98857 57485, 99593 55882 [V- 2762]

■ 2 BHK Flats @ CBM Compound and Official Colony 3rd Street For Sale for More Detail's. Cont : 98483 75219 / 99859 77407 [V-3280]

■ 1065 SFT, 1125 SFT 2BHK P.M PELAM LAST BUS STOP 1495 SFT GAYATRI COLLEGE BACK GATE. 9440129192, 9908718999. [C-776977]

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

■ వేపగుంట, కృష్ణరాయపురం, 955sft, 2BHK రెడీ టు ఆక్యుపై గృహప్రవేశం, రోడ్ ఫేసింగ్, వాస్తు, లిఫ్ట్, కార్ పార్కింగ్ 9396558800, 9246628802 [G-7781]

HOUSE FOR SALE

■ Independent House, 770 Sft, 2 Bedded, 14yrs old, 154 Sq.yds, Kasimkota Mandalam. Anakapalli Dist, 1km from Highway. 35 Lakhs. Ph : 93932 66016 [V-2167]

■ పెందుర్తి - ప్రశాంతినగర్‌లో 267 చ॥గ॥లో G+1 పాత ఇల్లు (బిల్డింగ్) అమ్మకంనకు కలదు. సంప్రదించండి : 94932 49994 [V-2772]

■ Group House for Sale Individual 2nd Floor E/F 1200 Sft. Rythubazar Backside, Gopalapatnam. Ph : 91829 38301, 79786 90116 [V- 797428]

■ హౌస్ ఫర్ సేల్: సుజాతనగర్, పెందుర్తి (విశాఖపట్నం సిటీ)లో పడమర, దక్షిణం రోడ్ ఫేసింగ్‌తో ప్రైమ్‌లోకేషన్, 4 రోడ్ జంక్షన్‌లో కమర్షియల్ బిట్ 330చ॥గజములు గల ఇల్లు అమ్మబడును. సం॥ ✆ 9110542711(w.e), 91778 14567. [O-191647]

వ్యవసాయ భూమి అమ్మకం

■ అనకాపల్లి లక్ష్మీదేవిపేట, వ్యవసాయ పరిశోధన క్షేత్రమునకు ఆనుకొని 80 సెంట్లు పంట పోలం అమ్మకానికి కలదు. ఫోన్ : 70366 58778, 87926 34454 [V- 791072]

LAND REQUIRED

■ లే అవుట్స్ మరియు అపార్ట్‌మెంట్స్ కట్టడానికి ల్యాండ్ JD / కొనడానికి కావలెను. నో ఏజెంట్స్ ప్లీజ్. సంప్ర : 96636 14614 [V-797374]

LEASE / SALE

■ లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925sft వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు. కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్ 9396558800, 9246628802 [G-7780]

LAND FOR SALE

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 20 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1866]

PLOT FOR SALE

■ దసరా కానుక : ఆనందపురంలో VMRDA & RERA అప్రూవ్డ్, బ్యాంక్‌లోన్‌తో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు Plots కలవు. ప్లాటు కొనుగోలుపై 5 గ్రా॥ గోల్డ్ కాయిన్ ఫ్రీ. ఫోన్ : 79896 04178 [V- 2873]

■ మధురవాడ ఏరియా బక్కన్నపాలెం వికలాంగుల ITI ప్రక్కన, B.N.Reddy Layoutలో, VUDA Approved 130, 167, 233, 267, 311, చ॥గల E/W/S Facing Plots అమ్మకంనకు కలవు. ఫోన్ : 98481 82512, 96401 23102 [V-2181]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 797358]

■ అత్యంత లాభాల ఫాం లాండ్ స్థలాన్ని, 5 లక్షల్లో స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకొని, స్థలం మరియు దాని ఫలసాయం విలువ కాకుండా, అదనంగా 9 లాభాలతో 50 లక్షల ఫలితాన్ని పొందుటకు. సంప్ర : 94925 24807 [V- 797360]

■ Spot Registration VMRDA & RERA Approved Plots @ Kothavalasa, Bhagapuram & Atchutapuram For More Details. Ph : 99492 33989 [V-797369]

■ దసరా ఆఫర్ : GVMC 77వ వార్డులో 6 లక్షలకే 111 గజాలు, 150 ప్లాట్స్ కలవు. దగ్గరలో ఇల్లులు, బస్సులు అన్ని సౌకర్యాలు కలవు. Reg. ఫ్రీ, EMI కలదు. ఫోన్ : 73864 14017 [V- 794493]

■ Dasara Offer, Farm Lands Layouts Launchign in Vizag, Anakapalli, Thattabanda Offer Sqy Flat Rs. 2000, 3000. Reddy - 81370 86677 [V- 11170]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 40ft BT రోడ్డు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ. 5800/- లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1867]

COMMERCIAL SITE FOR SALE
330 Sq.Yds., Proposed Construction: 6000 Sft. @ 104 Area Bus Stop, BRTS Road Facing.
✆ 8897537304

■ Commercial 77 Sqyd. Rly. Station Rd, 80 Sqyd. Dondaparthi Main Rd, 435 Sqyd, Madhurawada Main Rd, 225 Sqyd, Residential, Madhurawada Area for sale. Ph : 91543 50444 [V- 5943]

SHOP FOR SALE

■ జగదాంబ జంక్షన్ నుండి సెంట్ ఆంథోని చర్చికి వెళ్ళే రోడ్డులో గ్రౌండ్ & సెల్లార్ నందు మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న "VAJ KOKILA MATCHINGS" (చీరాల వారి క్లాత్ షాప్) అమ్మకంనకు కలదు. సంప్ర : 98660 39416, 81427 37848 [V-797338]

SITE DEVELOPMENT

■ Site Development కొరకు గాజువాక, శంకర్‌నగర్, లక్ష్మీకాంత్ సినిమాహాల్ బ్యాక్‌సైడ్ 400 గజాల స్థలం E/F Development కు కలదు. ఫోన్ : 98499 17258, 99894 34857 [V- 794495]

TO - LET

■ To - Let For Commercial Shop & Office. Purpose 850 Sft. Kommadhi to Sivasakthinagar Main Road Facing. Ph : 62815 24674 [V-776860]

■ 2000 Sft, 3 BHK, E/F with Furnishing, Jastisqure Apartment at Pandurangapuram Beach Road. Ph : 98481 96652 [V-4415]

■ 3 BHK 1800 Sft Flat for Rent Near Iskon Temple Sagarnagar Vizag. Contact : 93931 01066 [V-6613]

■ 2 BHK with Furniture for 2 Person / Small Family for Rent @ 12k, East Facing, 2nd Floor @ Marripalem, 104 Area. Cont : 99665 11177 [V- 2575]

TO-LET COMMERCIAL

■ 4500 Sft Commercial Space in 1st Floor. East Facing Adusha Towers Shankar Mattam Main Road Show rooms / Offices. Cont : 98491 66075 [V-11217]

■ 1800 Sft Commercial in B.K. Towers Akkayyapalem Main Road Provided Fully Furnished A/C's in 3rd Floor for Offices / Banks. Cont : 98491 66075 [V-11220]

■ 200 Sft Commercial for Startup Offices in B.K. Towers Akkayyapalem Main Road Fully Furnished per Month 7,000/-. Cont : 98491 66075 [V-11221]

Services

BUSINESS OFFER

■ Swastika Services Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul:10th Class, మంచి జీతం+ Incentives. సంప్ర: 8267820117. [T-1200098]

CHANGE OF NAME
I, HEMA SUNDARA RAO BODDAPALLI, Father of Boddapalli Shree Bhuvana Keerthana, residing at D.No: 47-7-34, SF 1, Puppalas Elite, Dwarakanagar, 4th Line, Near Gayatri College, Visakhapatnam. Changing my Daughter's name from BODDAPALLI BUVANA KEERTHANA (Old Name) to BODDAPALLI SHREE BHUVANA KEERTHANA (New Name). Henceforth my Daughter will be called as BODDAPALLI SHREE BHUVANA KEERTHANA for all purposes.

CHANGE OF NAME
I, the undersigned RUTH GUDISA (Old Name) W/o Venkata Venu Gopala Rao Gudisa, residing at F.No. 502, Anjani Towers, Sai Priya Gardens, Bhaskar Nagar, Madhurawada, Visakhapatnam -530048, AP, India. I have changing my name from RUTH GUDISA (Old Name) to RUTHAMMA GUDISA (New Name) for all purposes.

CHANGE OF NAME
I, undersigned VENKATA LAKSHMI GORUSU (Old Name) W/o Seerapu Mohan Rao, R/o 36-91-26, Ravindra Nagar, Kancharapalem, Visakhapatnam -530008 changing my name from VENKATA LAKSHMI GORUSU (Old Name) to LAKSHMI SEERAPU (New Name). Shall henceforth i am being called as LAKSHMI SEERAPU (New Name) for all purposes.

■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే ఫ్రీరో హోమ్ ఫుడ్ కిచెన్ ని ప్రారంభించి ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై. Ph: 6309527444 [H-193257]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

SEWING MACHINE

■ సింగర్, మెరిట్, ఉషా జానోమ్, షీలా మొదలైన అన్ని రకముల కుట్టుమిషన్లు మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. ఫ్యాషన్ మేకర్ డెమో చెప్పబడును. శ్రీ సంపత్ వినాయక. ఫోన్ : 97019 48532 [V- 11166]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2199]

■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2218]

Wanted

■ Wanted Female Bank Staff For Operations Manager / Receptionist / Computer Opetator / Digital Marketing Manager / Recrutment Manager. Age : 19 to 25 yrs. Qlf : Graduation / B.Arch or post Graduation in any stream. Salary : 15k to 25k. Freshers can also Apply. Free Training Accommodation will be provide. Mail id : vizagbankretailasset centre@gmail.com. Ph: 93914 51032 [V- 797345]

■ ఇంటీరియల్‌లో 2 సంవత్సరాలు అనుభవం కలిగిన టూ వీలర్ కల్గిన 25 సం॥ లోపు M/F కావలెను. Fixed Salary 20k. ఫోన్ : 93931 12203 [V- 797344]

CHANGE OF NAME
I, Polaki Sangeeta W/o Polaki Jagannadha Rao, Residing at D.No. 54-13-6/10, F/303, 3rd Floor, White House, Seethammadhara, Near Alluri Seetharamaraju Statue, Visakhapatnam-13. After my marriage with Polaki Jagannadha Rao as per hindu rights and customs my name changed as Polaki Sangeeta. Ideclare both names KILLAMSETTY SANGEETA SUBUDHI and POLAKI SANGEETA are one and the same person.

DOCUMENT MISSING
I, JODA ELIZABETH GUNAVARDHINI, D/o J.S. Bala Krishna residing at D.No. 58-15-46, Santhi Nagar, NAD Kotha Road, Visakhapatnam -530009, AP, INDIA. I have lost my original sale Deed Document bearing No. 1288/2022, dt. 10-03-2022 SRO Gajuwaka, Visakhapatnam Dist., while i was shifting my home on 10-10-2023. If anybody found please return the same to me. Cell: 8897739955.

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221778]

■ ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561 [B-447]

■ Part time Housekeeper required. 4 hrs work. salary 6000+ Bus pass Boy or Girl age Around 20yrs. Ph : 94410 23766 [V-4414]

■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, హెల్పర్లు, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. PF, ESI, జీతం : 15వేలు, RSR, జగదాంబ థియేటర్ నుంచి జిల్లా కోర్టు రోడ్డులో, విమల్ షోరూమ్ పై, 3rd ఫ్లోర్, వైజాగ్. ఫోన్: 87904 11889, 73065 82829 [V-1242]

■ Wanted Telecaller's Salary - 9k & Office Assistant 10k For IFB Franchaise. System Knowledge Must, Location MVP. Ph : 97019 98628, 89787 81529 [V-797430]

■ DTP ఆపరేటర్ (Male), (అను తెలుగు) Telugu & English టైపింగ్ వచ్చిన వారు కావలెను. ఏరియా : గోపాలపట్నం. ఫోన్ : 93931 12628 [V- 797435]

■ పెట్టుబడి, చదువు, వయసు అనుభవంతో నిమిత్తం లేకుండా స్త్రీ/పు పార్ట్ / ఫుల్ వర్క్ చేస్తూ ప్రతినెల 30 వేలుతో పాటు నెల్లో మీరు కోరిన బైక్ ఇన్సెంటీవ్స్ లక్షకు పైగా. సంప్ర : 94925 24807 [V- 797372]

■ ప్రముఖ సాఫ్ట్ కొరియన్ ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ (F), రిసెప్షనిస్ట్ (F), ఫీల్డ్ స్టాఫ్ (M/F) కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 70133 62799 [V-3265]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ / బెల్‌బాయ్స్ / వెయిటర్స్ & హౌస్ కీపింగ్ (F) కావలెను. సంప్ర : 92462 34599 [V- 2771]

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214 [B-1068135]

■ రిటైర్డ్, వి.ఆర్.ఎస్, సీనియర్ సిటిజన్స్ డిఫెన్స్ (R), హౌస్‌వైఫ్స్ (45Y), ఫ్రీలాన్సర్స్ జాబ్, బ్యాంకింగ్ రంగంలో (VSP), వారంలో ఒక రోజు హాజరు మిగతా రోజులు ఇంటివద్దనే, కనీస విద్యార్హత : 10th పాస్, ఫిక్స్‌డ్ శాలరీ PF, ESI, ఇన్సెంటివ్స్, ఇంటర్నేషనల్ కన్వెన్షన్. Cell: 8886339797, 9949720870 [S-1191170]

■ SL హోం కేర్ వైజాగ్ & Hydఇండ్లలో ముసలి వాళ్ళను,మంచాన ఉన్నరోగుల దగ్గర24గం.ఉండి పనిచేయుటకు నర్సులు,కేర్‌టేకర్లు(స్త్రీ/పు)కావలెను.ఫ్రీ భోజనం+వసతి+జీతం. 8125817240. [T-1959]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం . 040-41892546 [G-7871]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకుExp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 25,000/-వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882/ 9963489661 [HA-750]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9848571888 / 9640400073 [HA-723]

■ ఇంట్లోనే వుంటూ ఇద్దరు వృద్ధ స్త్రీలకు వంటకి మరియు కేర్ టేకర్ పనికి బ్రాహ్మణ స్త్రీ కావలెను సంప్రదించండి. ఫోన్ : 040-23731024, 9347531024 [H-193259]

■ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రమ్ హోం కూడా ఉంది. 96661 01294 [G-45]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.